# వరవిక్రయం



# వరవిక్రయము

✍

డా॥ జి.వి.పూర్ణచంద్

వెల : 30/-

# వర విక్రయము

## • చరకా గానం •

వరవిక్రయం జరుగుతోంది....పిసినారి, లుబ్ధుడు, మానవత్వం లేని ఒక స్వార్థపరుడి ఇంట.

వరుడి కొనుగోలు జరుగుతోంది... ఒక స్వాతంత్ర్య సమరయోధుడి ఇంట...

కథాకాలం... స్వాతంత్ర్య పోరాటం జరుగుతున్న సమయం. 1921 గాంధీగారు దేశ స్వాతంత్ర్య పోరాట పగ్గాలు చేపట్టిన తొలిరోజులు.

సూత్రధారుడొచ్చి ఆ చరకాగానం వినబడటంలేదా? అనడుగుతాడు. అప్పుడు తెరలోంచి –

"చరకా ప్రభావంబెవ్వరికెరుక! జగతిలోన మన చరకాసిరుల తోడఁ దులదూగుచున్న యల సీమజాతి చూచుచున్న దేమఱక చరకా..." అనే పాట వినిపిస్తుంది. పాడుతోన్నది ఇద్దరు హీరోయిన్ పాత్రలు – కాళింది, కమల... నూలు వడుకుతూ పాడుతుంటారు.

తండ్రి "పుణ్యమూర్తుల పురుషోత్తమరావు"కి రెండు ముఖ్యమైన పనులు – మొదటిది దేశమాత దాశ్య శృంఖలాలను తెంచేందుకు ఉపాయం వెదకడం! రెండవది తన ఇద్దరు కూతుళ్ళకూ అల్లుళ్ళను వెదకడం.

"కాళ్ళరుగునట్లు కాలేజీయంతయు గలయదిరుగుట..." ఆయన నిత్యకృత్యం –

కాలేజీలో చదువుకొనే కుర్రాళ్ళలో పెళ్ళి కాకుండా వున్న వాళ్ళు కొద్దిమంది వున్నారు కానీ, గవ్వకు కొరగానివాడు కూడా కాసుల వెలలో వుండడం చేత ఆయన ప్రయత్నాలు సఫలం కావడంలేదు.

ఒక్కటే లెక్క –

స్కూలు ఫయినలు వాడికి రెండు వేలు

ఇంటరువాడికి మూడు

బియ్యేవాడికి నాలుగు

ఆస్తియేమయినా వుంటే, అంతకు రెట్టింపు –

"ఈ విధంగా రైలు తరగతులకు వలె రేట్లేర్పడియున్నవి..." అనేది ఆయన బాధ!

నీటైన ఇంగ్లీషు మోటారు సైకిలు కొనిపెట్టాలనే వాడు ఒకడు....

రిష్టు వాచి, గోల్డు రింగు, బూట్లు, సూట్లు కావాలనే శుంఠ ఒకడు...

బియ్యే బియల్ వరకయ్యేడి ఖర్చు భరింపవలెనను దరిద్రుడొకడు...

భార్యతో కూడా జెన్నపట్టణంలో వుంచి చదివించాలనే చవట ఒకడు...

సీమ చదువులు చాలా సింపులు – నన్నక్కడకు పంపించాలనే అజ్ఞుడొకడు...

ఇంకా వీళ్ళ వేషభాషలు ఎలా వుంటాయంటే...

1. పంచాద్రి క్రాపింగ్, పక్కపాపిడి, జూలు లేనివాడు ఈ భూమ్మీదే లేడు. అంటే హిప్పీ క్రాపింగ్ అన్నమాట! 1921 నాటి యువకుల్లో ఎలాంటి వాళ్ళుండేవారో ఈ నాటకంలో మనకు బాగా అర్థం అవుతుంది!
2. కాఫీ హోటళ్ళు, ఖాతాలు, బిల్లులు లేనివాడు ఈ భూమ్మీదే లేడు.
3. సిగిరెట్లు, బీడీలు, చెక్కిటి ఖిల్లీలు లేనివాడు ఈ భూమ్మీదే లేడు.
4. నల్ల కళ్ళజోడు, సైకిలుకట్టు పెడగోచి ఆ రోజుల్లో కుర్రాళ్ళకి ఫ్యాషను – ఇవి లేనివాడు ఈ భూమ్మీదే లేడు.
5. తన తలకు మించి వృథా ఖర్చులు చేయనివాడు ఈ భూమ్మీదే లేడు.

"ఇట్లావున్నారు విద్యార్థులు ఇప్పుడు! అక్కడక్కడ ఒకరిద్దరు ఎవరో మంచివాళ్ళు తగుల్తున్నారంతే" – అంటాడు పురుషోత్తమరావు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Vara+Vikrayam**

* * *